


# అమృత్ తెలంగాణ


తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 263. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ సోమవారం.07.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## బీఆర్ఎస్ మీద కోపంతో రైతుల పై కక్ష సాధింపు: హరీశ్ రావు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: మేడిగడ్డకు మోటర్లను ఆన్ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు ప్రతిరోజూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, తెలంగాణలో మాత్రం వర్షాభావ పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమని అన్నారు. సాధారణంగా కృష్ణాలోని జూలై, ఆగస్టు చివరన వరదనీరు వస్తుందని.. కానీ, అనూహ్యంగా మే నెలలోనే కృష్ణాకు వరద నీరు రావడంతో రెండు పంటలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉందన్నారు.



ఎక్కడికక్కడ మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెరువు, చెక్‌డ్యాంలు, చెరువులు, కుంటలు నింపుకునేందుకు చక్కని అవకాశం ఉందని అన్నారు. కానీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వమేమో స్విచ్ఛాఫ్ మోడ్‌లో ఉందని కామెంట్ చేశారు. ముఖ్యమంత్రి అయినా.. మంత్రులైనా బీఆర్ఎస్ మీద నిత్యం బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని.. నిందలు వేయడంలో బిజీగా ఉన్నారని సెటైర్లు వేశారు. వరద నీటిని ఎత్తిపోసుకునేందుకు ఎవరికీ కనీస శ్రద్ధ, పట్టింపు లేదని హరీశ్ ధ్వజమెత్తారు.

కరువును పారదోలే కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ మీద కక్ష, కడుపు మంటతో వద్దనుకుంటోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ మీద కోపం ఉంటే.. తమ మీద పగ తీర్చుకోవాలని, రాష్ట్రంలోని రైతులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. నీళ్ల విలువ తెలిసినోళ్లు ముఖ్యమంత్రిగా ఉంటే.. ఆ నీళ్లను మలుపుకునే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకునే వారని అన్నారు, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి నెల దాటిందని.. కానీ, ఇప్పటికీ మోటార్లు ఆన్ చేయకపోవడానికి కారణం ఏంటో చెప్పాలన్నారు.

కళ్ల ముందు నీళ్లు పోతున్నా.. పట్టించుకోకపోవడాన్ని నేరపూరిత నిర్లక్ష్యమేనని ఫైర్ అయ్యారు. మేడిగడ్డ వద్ద ఇప్పుడు 73 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని తెలిపారు. ఆ ప్రాజెక్ట్ మొత్తం గేట్లు తెరచి ఉన్నా.. కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి నీళ్లు తీసుకునే అవకాశం ఉందన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు సేఫ్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డే చెప్పారని.. మరి నీళ్లు ఎత్తిపోయడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ఆ నీటితో 15 జిల్లాల్లోని లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని అన్నారు. ఇక ఆలస్యం చేస్తే ఊరుకోబోమని. లక్షలాది మంది రైతులతో కన్నేపల్లికి కదిలి మోటార్లు ఆన్ చేస్తామని హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు.

## కొత్త దుస్తుల్లో మహిళా స్వాట్ బృందం

అమృత్ తెలంగాణ: హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొట్టమొదటిసారిగా 'స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్' (ఎస్‌డబ్ల్యూఏటీ)ని రంగంలోకి దించారు. నగర సీపీ డీజీ సీవీ ఆనంద్ ప్రత్యేక చొరవతో ఈ బృందాలను ఎంపిక చేశారు. ఈ బృందంలో 35 మంది మహిళా పోలీసులున్నారు. వీరు ప్రధానంగా నగరంలో జరిగే ధర్నాలు, ర్యాలీలు, సభలు సమావేశాల సందర్భంగా బందోబస్తులో పాల్గొంటారు. అక్కడ మహిళా నిరసనకారులను సమర్థవంతంగా నివారించడం, వారిని అక్కడి నుంచి తరలించడం చేస్తారు. అంతేకాకుండా నగరంలో జరిగే పండుగలు, ముఖ్యమైన కార్యక్రమాల బందోబస్తులో కూడా పాల్గొంటారు.



జూన్ 3న ఎస్‌డబ్ల్యూఏటీని ఏర్పాటు చేశారు. ప్రత్యేక శిక్షణ అనంతరం శనివారం వారికి కొత్త యూనిఫామ్ అందించారు. మొదటిసారిగా ఈ బృందాలు రాష్ట్ర సచివాలయం వద్ద విధుల్లో పాల్గొన్నాయి.

## ఆ బ్లాక్ మార్కెట్ దందా ఎవరూ నడిపిస్తున్నారో తెలియాలి.. కేటీఆర్ హాట్ కామెంట్స్

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదని మండిపడ్డారు. కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రైతు సమస్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. రేవంత్ ప్రభుత్వం అడిగినట్లుగా రైతులు ఆధార్ కార్డులు ఇచ్చినా, వారికి కనీసం బస్తా ఎరువు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా



1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకుందో రైతులకు రేవంత్ ప్రభుత్వం వివరించాలని కోరారు. రూ.266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ.325 ఎలా అయ్యిందో రైతులకే కాదు, రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలని నిలదీశారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తోంది ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో చెప్పాలని అన్నారు. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే రేవంత్ ప్రభుత్వం విచారణ జరిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ తెలంగాణ పథకాలు: డిప్యూటీ సీఎం

ఖమ్మం, అమృత్ తెలంగాణ: జులై 06: ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా.. వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ అందించేందుకు రూ. 17,500 కోట్లను ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మిగిలే నగదు.. పిల్లల చదువు కోసం వినియోగించుకో వచ్చని మహిళలకు సూచించారు. ఆ మొత్తం నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో




అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని వివరించారు.

## మోదీ ప్రభుత్వం విద్వేషాలని రెచ్చగొడుతోంది.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్‌రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను మంత్రి పొన్నం ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తేలేని బీజేపీ నేతలు.. తమకు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మోదీ సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేందని రామచందర్‌రావుని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని ఆరోపించారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడ అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మోదీ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. అలాంటి మీరు మా సీఎంకి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ సెటైర్లు




గుప్పించారు.

మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారు: హనుమంత్ రావు

11 ఏళ్ల మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారని మాజీ ఎంపీ వీ.హనుమంత్ రావు ప్రశ్నించారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో మీడియాతో హనుమంత్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు తొలి ఏకాదశి, పీర్ల పండగ శుభాకాంక్షలు తెలిపారు.

మూడుసార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీనీ కలసి.. బీసీలకు వేర్వేరుగా మినిస్ట్రీ ఏర్పాటు చేయాలని కోరామని గుర్తుచేశారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో ఓబీసీలను పైకి తీసుకురావడానికి కర్ణాటకలో ఈ నెల(జులై) 15వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తనకు ఆహ్వానం పంపారని గుర్తుచేశారు హనుమంత్ రావు.

## కేటీఆర్‌కు సామ రామ్మోహన్ రెడ్డి సవాల్..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఏపీ మంత్రి నారా లోకేష్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ రహస్య మంతనాలు జరుపుతున్నారని టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం.. గోదావరి, కృష్ణాలో తెలంగాణ వాటా కోసం పోరాటం చేస్తుంటే, బనకచర్ల ప్రాజెక్టు ఆపేందుకు ప్రయత్నాలు చేస్తుంటే మాజీ మంత్రి? కేటీఆర్ మాత్రం ఏపీ మంత్రి నారా లోకేష్‌తో సీక్రెట్ మీటింగ్స్ జరిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్‌తో కేటీఆర్ రెండు సార్లు మంతనాలు జరిపారని ఆరోపించారు. ఆ రహస్య మంతనాలు ఎందుకు చేశారో.. ఎవరికి లబ్ది చేయడానికి చేశారో కేటీఆర్ సమాధానం చెప్పాలని సామ రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై కేటీఆర్? స్పందించాలని, లోకేష్‌ను? కలవలేదంటే అప్పుడు తాను వివరాలు బయటపెడతానని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెరవెనక తెలంగాణ రాష్ట్రంకు కుట్రలు చేస్తుంది ఎవరో వీరి భేటితో అర్థం అవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కి కేటీఆర్ ప్రతిసవాళ్లు విసురుతున్నారని..అయితే, అన్ని అంశాలపై సోమవారం అమరవీరుల స్థూపం వద్దకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు



నష్టం కలిగి రైతులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని, అలాంటిది ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని కేటీఆర్‌పై సామ రామ్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## సీఏ ఫౌండేషన్ ఫైనల్ పరీక్షల ఫలితాలు విడుదల

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సీఏ ఫౌండేషన్, ఇంటర్, ఫైనల్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మే నెలలో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలు, మెరిట్ లిస్ట్‌లను ICAI ఆదివారం విడుదల చేసింది. విద్యార్థులు https://icai.nic.in వెబ్‌సైట్‌లో తమ రోల్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ తదితర వివరాలను ఎంటర్ చేయడం ద్వారా స్కోరు కార్డులతో పాటు మెరిట్ కార్డులను పొందవచ్చని తెలిపింది. సిఏ ఫౌండేషన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 551 కేంద్రాల్లో 82,662 మంది హాజరయ్యారు. వీరిలో కేవలం 12,472 మంది (15.09శాతం) మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో బృందా అగర్వాల్ (ఘజియాబాద్) జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, యద్నేష్ రాజేశ్ నర్కర్ (ముంబయి), శార్దూల్ శేఖర్ విచారే (ఠాణే) రెండు, మూడు ర్యాంకులు సాధించారు. సిఏ ఇంటర్‌లో గ్రూప్– 1 పరీక్షలకు 97,034మంది హాజరు కాగా.. కేవలం 14,232 మంది మాత్రమే (14.67శాతం) పాస్ అయ్యారు. గ్రూప్–2లో 72,069 మంది హాజరు కాగా.. 15,502 మంది (21.51శాతం మంది), రెండు గ్రూపులనూ 38,029మంది రాయగా, 5,028మంది (13.22శాతం మంది) మాత్రమే ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. సిఏ ఇంటర్ పరీక్షల్లో దిశ ఆశీష్ (ముంబయి) తొలి ర్యాంకు సాధించగా, దేవిదాన్ యశ్ సందీప్ (ఔరంగాబాద్) రెండో ర్యాంకు, యామిష్ జైన్ (జైపూర్), నిలరు దంగీ (ఉదయ్‌పూర్ ) మూడో ర్యాంకు సాధించారు. సిఏ ఫైనల్‌లో గ్రూప్ 1 పరీక్షలకు 66,943 మంది హాజరు



కాగా.. కేవలం 14,979 మంది (22.38%) మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గ్రూప్ 2 పరీక్షల్లో 46,173 మంది హాజరవ్వగా.. కేవలం 12,204మంది (26.43%) మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రెండు గ్రూపుల్లో 29,286మంది పరీక్షలు రాయగా.. 5,490 మంది (18.75శాతం) మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. సిఏ ఫైనల్ పరీక్షల్లో రాజన్ కబ్రా(ముంబయి) జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, నిషిత బోత్రా (కోల్‌కతా), మానవ్ రాకేశ్ షా (ముంబయి) మూడో ర్యాంకు సాధించారు.

## నిరుద్యోగులకు అలర్ట్..31 నుంచి అగ్నివీర్ ర్యాలీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నిరుద్యోగులకు బిగ్ అలర్ట్. అగ్ని వీర్ ర్యాలీ పై కీలక అప్డేట్ వచ్చింది. ఈనెల 31వ తేదీ నుంచి సికింద్రాబాద్ లో అగ్ని వీర్ ర్యాలీ నిర్వహించబోతున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చింది. ఈనెల 31వ తేదీ నుంచి సికింద్రాబాద్ ఏవో సి సెంట ర్లోని జోగేంద్ర స్టేడియం లో అగ్ని వీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించ బోతున్నారు అధికారులు. జనరల్ డ్యూటీ, టెక్నికల్ క్లర్క్స్, ట్రేడ్ మెన్స్ పోస్టులను ఈ సందర్భంగా భర్తీ చేయబోతున్నారు. ఈ జులై 31వ తేదీన అగ్ని ర్యాలీ నిర్వహించనుండగా సెప్టెంబర్ 14వ తేదీ వరకు ఈ




ఈవెంట్లు కొనసాగనున్నాయి. అటు వివిధ కేటగిరీలలో అత్యుత్తమ క్రీడాకారులకు ప్రత్యేక స్పోర్ట్స్ ట్రయల్స్ కూడా నిర్వహించబోతున్నారు. ఇక ఈ అగ్ని వీరు పోస్టుల భర్తీపై సెంటర్ లేదా అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని అధికారులు చెబుతున్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బౌద్ధ దమ్మ పుణ్య జీవనం పై తెలుగు నాటికను విజయవంతం చేయండి....

## భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మణ్......







బుద్ధ బుద్ధుడితో నా ప్రయాణం పోస్టర్ల విడుదల

నిర్మల్ జిల్లా భైంసా జులై 6 అమృత్ తెలంగాణ భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామంలో నటికకు సంబంచిన పోస్టర్స్ విడుదల చేసే మాట్లాడారు.బుద్ధ విహార్ కమిటి భైంసా ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వాళ్ళు ప్రదర్శించు బుద్దినితో నా పయనం అని తెలుగు నాటికకు సంబంధించిన పోస్టులను విడుదల చేసి మాట్లాడారు. రేపు సాయంత్రం 6 గంటలకి ఎన్ఎస్ గార్డెన్ రావుల్ నగర్ లో నిర్వహించే ఈ నాటిక ప్రదర్శనకు ముదోల్ నియోజకవర్గంలోని బౌద్ధ సోదరులు, శాంతి మార్గంలో ప్రయాణించే వాళ్ళందరూ కూడా వచ్చి ఈ నాటికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నాటిక ద్వార ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించిన బుద్దిని బోధనలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చాకేటి లస్మన్న, కపిల్ దగ్డే, పాల్గొన్నారు

# డాక్టర్ చంద్రిక, కాసావార్ కు సౌత్ ఇండియన్ ఉమెన్ అచ్యువర్ 2025 అవార్డ్,....

## చేసిన సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం చాలా సంతోషం...

నిర్మల్ జిల్లా జూలై 6 అమృత్ తెలంగాణ నిర్మల్ కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ మరియు సంతాన సాఫల్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక కాసావార్, కు ఆమె అందిస్తున్న సేవలను గుర్తిస్తూ సౌత్ ఇండియన్ ఉమెన్ ఆచివర్స్ 2025 అవార్డును ఎక్సలెన్స్ ఇన్ మెడికల్ సర్వీస్ విభాగంలో చెన్నైలో జరిగిన వేడుకలో అవార్డు అందుకున్నారు మహిళల ఆరోగ్యం మరియు సంతానలేమి చికిత్స వైద్య సేవలలో ఆమె చేసిన విశిష్ట గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది తల్లిదండ్రులు అవ్వాలని కలతో తనని నమ్మి వస్తున్న తన పేషంట్లకు ఎల్లప్పుడు నాకు అండగా నిలుస్తూన నాకుటుంబ సభ్యులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నా అని ఆమె అన్నారు.... గత నెలలో సుమన్ టీవీ అవార్డు హైదరాబాద్ హెచ్ఐసీసీ సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాజమాన్యం అవార్డులతో సన్మానం చేయడం జరిగింది దేవిభాయి హాస్పిటల్ డాక్టర్ చంద్రిక కాసావార్, సంతాన సాఫల్య నిపుణురాలిగా ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు తన ట్రీట్మెంట్ ద్వారా సంతానం కలిగే విధంగా చేస్తున్నారు అదేవిధంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ ద్వారా ఎంతో మంది దూర ప్రాంతాల వారికి సలహాలు సూచనలు మరియు పిల్లలు లేని వారికి ఆన్లైన్ ద్వారా కన్సల్టెన్సీ చేస్తున్నారు ఆమె చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడంతో పలువురు నిర్మల్కు చెందిన డాక్టర్లు వారి శ్రేయోభిలాషులు అభినందనలు తెలుపుతున్నారు




అవార్డు అందుకున్న డాక్టర్ చంద్రిక కాసావార్

# భారతరత్న బాబు జగజీవన్ రామ్ రావడానికి నా వంతుగా కృషి చేస్తా .. ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో 39 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ,, అదిలాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల నుంచి ఎదిగి ఈ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశ రాజ్యాంగ రచనలో తన పాత్రను వహించి, ఈ దేశానికి అందరికంటే ఎక్కువ కాలం సుదీర్ఘంగా పార్లమెంటు నేతగా సేవలందించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ దక్కింది, ఈ దేశం సంక్షోభంలో ఉన్నప్పుడు పరిపాలన వ్యవస్థలను గాడిలో పెట్టే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారు, ఆహార కొరత ఉన్నప్పుడు అధిగమించే విధంగా వ్యవసాయ శాఖ మంత్రిగా తీవ్రంగా కృషి చేశారు, రైల్వే శాఖ తపాల శాఖలకు ప్రాతినిధ్యం వహించి వన్నెతెచ్చారు, రక్షణ శాఖ మంత్రిగా యుద్ధరంగంలో భారతదేశాన్ని గెలిపించడం కోసం కృషి చేశారు, ఇలా చెప్పుకుంటూ పోతే వారి సేవలు 50 సంవత్సరాల పాటు ఈ దేశానికి అందించారు కావున వారి జయంతులు వర్ధంతిలు చేయడమే కాకుండా వారికి మనమంతా ఇచ్చే నిజమైన నివాళులే భారతరత్న అవార్డు రావడం కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని వారు మాట్లాడారు, దళిత సమాజం ఐక్యతతో వారి ఆశయాలు వారు కలలుగన్న సమ సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ శాఖ అధికారులు, మనోహర్ సునీత, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు, మల్యాల స్వామి, బీజేపీ నాయకులు లాలా మున్నా. ఆకుల ప్రవీణ్. జోగు రవి. అశోక్.. ప్రవీణ్... ఇండ్ల ఎల్లన్న, అడ్వకేట్ వినయ్ సాగర్, గుర్రాల ఆశన్న గణేష్, రాజన్న ,మనోజ్ రామదాస్, సూర్యకాంత్ మడిపల్లి మనోజ్, పెద్దింటి సూర్యప్రసాద్, కడదారపు ప్రవీణ్, పెంటన్న, రమేష్, ఇజ్జగిరి అశోక్, నాగన్న, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు, కొల్లూరి శంకర్, కడదార కిష్టన్న, సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



# మండల కేంద్రంలో అంబేద్కర్ సంగం ఆధ్వర్యంలో దలైలామా లింవ జన్మదిన వేడుకలు



అమృత్ తెలంగాణ న్యూస్ : బౌద్ధ గురువు శాంతి దూత శాంతి నోబెల్ గ్రహీత 14వ దలైలామా అయినటువంటి టెంజిన్ గాట్సో యొక్క జన్మదినం సందర్భంగా సోనాల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదినాన్ని పురస్కరించుకోవడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 13వ శతాబ్దం నుండి దలైలామాలు బౌద్ధ ధర్మాన్ని ప్రచారం చేస్తూ శాంతి మార్గమే ప్రపంచానికి మేలు చేస్తుందని, కోరికలు దుఃఖానికి కారణమని అలాంటి కోరికల్ని త్యజించి అందరూ శాంతి మార్గంలో నడవాలని దలైలామాలు ప్రచారం చేశారని, తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు మెరుగు మహేష్, బౌద్ధ మహా సంఘం మండల అధ్యక్షులు అమృత్ రావు పాటిల్ , భీమార్మి అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ మాజీ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బత్తుల రమేష్ , మద్దెల మహేష్, ప్రభాకర్, షేక్ మొహమ్మద్, ఆసిఫ్ , ప్రధాన కార్యదర్శి సొలొమాన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మునుగోడు:అమృత్ తెలంగాణ: జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా జులై 9 న దేశ వ్యాపితంగా జరిగే సమ్మె జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుందించి 4 కోడ్‌లుగా రూపొందించారని, కార్మికుల హక్కులను కాలరాసే ఈ 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చండూరు మండల కేంద్రంలో జులై 7 జరిగే ప్రజా సంఘాల సదస్సు సమావేశానికి ప్రజాసంఘాల జిల్లా కమిటీ సభ్యులు, ఆఫీస్ బేరర్స్,అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు సమావేశనికి తప్పనిసరిగా హాజరుకావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండా, వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మిర్యాల భరత్, చండూరు సిఐటియు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ సమగ్రతను కాపాడేందుకు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలన సాగిస్తున్నారని, ఆ మహనీయుడు చూపిన బాటలో కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, లాలా మున్నా, జోగురవి, ఆకుల ప్రవీణ్, భీం సేన్ రెడ్డి, గొర్ల రాము. ఆశిష్ .తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్యుని జయంతి వేడుకలు



భువనగిరి : అమృత్ తెలంగాణ: భువనగిరి జిల్లా కేంద్రంలో ఏకలవ్యుని జయంతి సందర్భంగా ఏకలవ్యుని చిత్రపటానికి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై కుర్రు,జై జై కుర్రు,కృషి ఉంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని నిరూపించిన మహావీరుడనీ, త్యాగానికి నిలువెత్తు ప్రతిరూపమైన ఏకలవ్యుడు, ఏకలవ్య జయంతి వేడుకలో పాల్గొని వారి ధీరత్వాన్ని, త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ ఆ మహా వీరుడికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నలగొండ వీరన్న,గుండ్రాతి రవి లు పాల్గొన్నారు.

# మన్నేవారిపంపు గ్రామంలో ఊరేగిస్తున్న పీర్లు



భువనగిరి : అమృత్ తెలంగాణ: భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో మొహరం పండుగకు నాలుగు రోజుల ముందు ముస్లింలు పీర్లను ఏర్పాటు చేసారు. ఆదివారం మొహరం పండుగను పురస్కరించుకొని గ్రామంతో పాటు భువనగిరి పట్టణంలోని షాపులు, ఇండ్ల వద్దకు ఊరేగింపుతో వచ్చారు. ఈ సందర్భంగా భక్తులు కుడుకలు బెల్లం తో పాటు, దట్టిలను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయిని గండయ్య, మెరుగు నరసింహ, బోయిని మల్లేష్ (గణపురం), బోయిని హరినాథ్, మెడబోయిన జహంగీర్, బోయిని జంగయ్య, శ్రీనివాస్, మధు, మదన్, ఉపేందర్, మణికంఠ, కార్తీక్, ప్రమోద్, షేక్.గోరెమియా, గౌస్ పాషా, ఉప్పలయ్య, భక్తులు పాల్గొన్నారు.

# పెద్ద చదువులకు అర్హత సాధించిన పేద విద్యార్థులు

అశ్వారావుపేట నేడు పెద్ద చదువులు గా భావించే సాంకేతిక సమాచారం విద్యను అందించే విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను చదివేందుకు అశ్వారావుపేట పేద విద్యార్థులు కొందరు ఎంపికయ్యారు. ఆర్జీయూకేటీ- ట్రిపుల్ ఐటీ(రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్) తెలంగాణ,నిర్మల్ జిల్లాలోని బాసరరాష్ట్ర విశ్వవిద్యాలయంప్రకటించిన అర్హులు జాబితాలో మండలానికి చెందిన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కు చోటు దక్కింది.

# ఎమ్మెల్యే వంశీకృష్ణ నివాళ నేతల అశ్రునివాళులు

ఉప్పునుంతల :అమృత్ తెలంగాణ: ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు, నలుగురిలో ముద్దుబిడ్డగా పేరొందిన కొత్త చిన్న జంగి రెడ్డి ఆదివారం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్వయంగా స్వగ్రామానికి చేరుకుని, మృతదేహానికి పూలమాల వేసి అశ్రునివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ అధినేత జలంధర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జంగి రెడ్డి మృతి పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు.

# బదిలీపై వెళుతున్న ఎఫ్ఓకు సన్మానం



రామగిరి : అమృత్ తెలంగాణ: జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బి.కళ్యాణ్ మణుగూరు ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం లు మాట్లాడుతూ, ఏరియాలో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న బి కళ్యాణ్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఆయన అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, ముమ్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జిఎం ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, చంద్రశేఖర్, సుదర్శనం, జనార్ధనరెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బిరుద్దీన్, నాగేశ్వర రావు, ఉదయ భాస్కర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాబాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



ముధోల్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన ముధోల్ ల్లోని మోచి సంఘ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చౌరస్తాలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, సమతావాదిగా దేశానికి విశేష సేవలందించారన్నారు. జగ్జీవన్ రామ్ దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, పిఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, నాయకులు తాటేవర్ రమేష్, మోహన్ యాదవ్, బతినోళ్ల సాయినాథ్, జీవన్,మొచి సంఘం సభ్యులు సాయిలు,సభ్యులు, పాల్గొన్నారు.

# వర్గీకరణ ప్రకారమే క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వాలి: ముక్కపల్లి రాజు మాదిగ



దుబ్బాక అమృత్ తెలంగాణ: తెలంగాణలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, వర్గీకరణ ప్రకారం సర్టిఫికెట్లు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురిచేస్తుందని, ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే మాదిగ లకు క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం దుబ్బాక లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధన అని.. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈనెల 7 న ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేసి సంబరాలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి ఇస్తారిగల్ల ఎల్లం, దుబ్బాక మండలాధ్యక్షులు దొమ్మట జోగయ్య, బీజేఆర్ సంఘం అధ్యక్షులు చెక్కపల్లి రాజమల్లు, సీనియర్ నాయకులు మరాఠి బాబు పలువురున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



తొగుట:అమృత్ తెలంగాణ.మత్స్యకారులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ ఆకారం సత్త య్య సూచించారు. ఆదివారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన మత్స్యకారులకు లైసెన్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మత్స్యకారుడు లైసె న్స్ ధరకాస్తు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సైతం సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ముదిరాజ్ మహాసభల మండల అధ్యకుడు ఊళ్లేంగాల సాయి, మత్స్యకార గ్రామ సొసైటీ అధ్యక్షులు చిక్కుడు స్వామి, ఉపాధ్యక్షు డు బోయిని బాలరాజ్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు మాస్టి యాదయ్య, ఉపాధ్యక్షులు బరెం కల స్వామి, డైరెక్టర్లు కర్ణకర్, కంచం స్వామి, సంఘం గొడుగు శ్రీశైలం, స్వామి, చంద్రయ్య పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా "అసై దూల హారతి" జోరు



రాయపర్తి : అమృత్ తెలంగాణ: త్యాగానికి ప్రత్యేకగా నిలిచే మొహర్రం ఉత్సవాలను పల్లెల్లో అసై దూల హారతి అంటూ పీర్ల చావడీల వద్ద యువత చిందులు వేశారు. ఆదివారం ముస్లిం సోదరులు నిర్వహించిన మొహర్రం పండుగ వాతావరణంతో పల్లెల్లో కోలాహలం నెలకొంది. రాయపర్తి, కొత్త రాయపర్తి, కాట్రపల్లి, కొండూరు, వెంకటేశ్వర పల్లి, కొత్తూరు, బంధన పల్లి తదితర గ్రామాల్లో పీర్ల పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలు భక్తిశ్రద్ధలతో పీర్లకు దట్టీలు, కుడుకలు, పిండి వంటలు అసమర్పించారు. డప్పు చప్పుళ్ళు, బ్యాండు దరువులు, డీజే పాటలతో పీర్ల పండుగ కొత్త పుంతలు తొక్కింది. హఠాత్తుగా కురిసిన వర్షంతో ఉత్సవం నీరు కారిపోతుందనుకున్నారు. కానీ కురిసే వర్షంలోనూ కూడా యువత పీర్లను ఎత్తుకొని గ్రామాల పురవీధుల్లో ఊరేగింపులు చేశారు. కొత్త రాయపర్తిలో ఎండి వసిమ్ నిర్వహించిన మహా అన్నదానానికి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మధ్య రాత్రి వరకు సాగిన పీర్ల (సవార్ల) ఊరేగింపు చెరువుల వద్దకు చేరుకున్నాయి. చిల్వేర్ పేరుతో పిర్లను (సవార్లను) చెరువులో నిమజ్జనం చేశారు. ఫాతియా ఇచ్చి ముస్లిం సోదరులు విషాద గేయాలను ఆలపిస్తూ ఇండ్లకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు..!



మల్హర్ రావు : అమృత్ తెలంగాణ: తొలి ఏకాదశి పండగను పురస్కరించుకుని ఆదివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని పెద్దతూ%శీ%డ్ల గ్రామంలోని శ్రీహనుమత్సహిత రాజరాజేశ్వర పంచాయతన ఆలయంతోపాటు పలు ఆలయాల్లో సందర్శకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాలు సందర్శకులతో కిటకిటలాడాయి. ఆషాఢశుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు.సంవత్సరం మొత్తంలో 24 ఏకాదశులు ప్రతినెల కృష్ణపక్షంలో ఒకటి, శుక్లపక్షంలో ఒకటి మొత్తం రెండు ఏకాదశులు వస్తాయి. ఆదివారం తొలి ఏకాదశి పండగ నుంచే చాతు ర్మాస్య వ్రతాలు ప్రారంభమైయ్యాయి.ఆషాఢ శుక్ల పక్షం నుంచి కార్తీక శుక్లపక్షం వరకు చాతుర్మాస్య దీక్షలు చేయడం అనవాయితీగా వస్తుంది. తొలి ఏకాదశి ఆదివారం శ్రీమహావిష్ణువు యోగా నిద్రకు ఉపక్రమిస్తూ దీన్ని శయన ఏకాదశి అని పిలుస్తారు.నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి మేల్కొంటారు. ఈ నాలుగు నెలల కాలాన్ని ప్రజలు పవిత్ర నెలలుగా భావించి చాతు ర్మాస్య దీక్షలు చేస్తారు.

పండగ విశిష్టత..

భక్తులు సూర్యోదయానికి ముందే గోదావరినదిలో స్నానాలు అచరించి మహావిష్ణువు ఆలయాలను సందర్శించి పూజలు చేస్తారు. చాతుర్మాసం ప్రారంభం కానుండడంతో శ్రీ మహావిష్ణువు ఆలయాలు కిటకిటలాడాయి. తొలి ఏకాదశి రోజున ఉపవాసం ఉండి తర్వాత రోజు మహావిష్ణువును పూజించి నైవేద్యం సమర్పించి భోజనం చేస్తారు.

వ్రతాలు ఆచరించాలి

తొలి ఏకాదశి నుంచి చాతుర్మాస్య వ్రతాలు ఆచరించాలి. శ్రీమహావిష్ణువు యోగా నిద్రకు ఉపక్రమిం చే రోజు కావడంతో తొలి ఏకాదశి రోజున ఉపవాసం చేసి మహావిష్ణువు పూజిస్తే అష్టశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రగాఢ నసమ్మకం.

# కన్నుల పండువగా మండల వ్యాప్తంగా ఘనంగా తొలి ఏకాదశి



తొగుట:అమృత్ తెలంగాణ: తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తొలి ఏకా దశి పర్వదినంను ఘనంగా నిర్వహించు కున్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలతో పాటు, వెంకట్రావు పేట, తుక్కాపూర్ దళిత గోవిం దం, వెంకట్రావుపేట వేణుగోపాల స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ కమి టీ చైర్మన్ రాయరావు అరుణదిరఘుపతి రావు, ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు ఆధ్వర్యం లో ఆలయంలో శ్రీ వేణుగోపాల స్వామి కి ప్రత్యేక అర్చన, తులసి అభిషేకం, ప్రత్యేక పూజాది కార్య క్రమంలు నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయములో తొలి ఏకాదశి సందర్భముగా సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలుపుకుంటూ గ్రామము దిన దిన అభివృద్ధిచెం దాలని మన వేణుగోపాల్ స్వామి కృపా కటాక్షాలు అందరిమీదా ఉండాలని స్వామి మంగళ శాసన ములు అర్చకులు తెలియజేశారు. తొగుట ఏఎస్ఐ గిడిపల్లి రాంరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మొహర్రం ఉత్సవాలకు ఆర్థిక సహాయం



రాయపర్తి : అమృత్ తెలంగాణ: ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే మొహర్రం ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో ముస్లిం సోదరులు అంగరంగ వైభవ నిర్వహించుకుంటున్న మొహర్రం ఉత్సవాలకు శ్రీనివాస్ రెడ్డి రూ ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఉత్సవంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని సోదర భావాన్ని చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ కో- ఆర్డినేటర్స్ ఉబ్బని సింహాద్రి, సంకినేని ఎల్లస్వామి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ యూసఫ్, దోకుడు దేవేందర్, గూబ ఎల్లయ్య, గూబ అశోక్, చిలువేరు సాయి గౌడ్, యకమచారీ, సామ్రాట్, పొన్నం సతీష్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ







మల్హర్‌రావు:అమృత్ తెలంగాణ: మహాముత్తారం మండలంలో ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ పలువురు ఇటీవల అనారోగ్యం,వివిధ కారణలతో మృతిచెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. మహాముత్తారం గ్రామంలో భానోతు రాజు కుమార్, మంతెన రంజిత్, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొమ్మెర నరేష్,అనారోగ్యంతో బాధపడుతున్న భానోతు దేవిభాయ్ ను పరామర్శించారు. దొబ్బలపడు గ్రామంలో అజ్మీరా జయరాజ్,పోలారం గ్రామంలో తాళ్ళపెల్లి పోష మల్లమ్మ,మంద సమ్మయ్య, దుర్శెట్టి మూసయ్య, దికొండ మల్లయ్య, అనారోగ్యంతో బాధపడుతున్న పంగ మధుకర్ సతీమణి మమతను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

# బ్లాస్టింగ్ దెబ్బలతో కూలిన ఇంటి గోడలు..!



మల్హర్ రావు : అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన తాడిచర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1లో వేస్తున్న బ్లాస్టింగ్ దెబ్బలతో డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లు,ఇంటి గోడలు నేలమట్టమవుతున్నాయి. ఓసీపీకి 500 మిట్లర్ల దూరంలో ఉన్న ఇండ్లు,భూములు సేకరిస్తామని జెన్కో అధికారులు నిర్వాసితులకు ఇచ్చిన మాటలు నీటి మూటలైయ్యాయి.దీంతో బొగ్గు తవ్వకాల్లో భాగంగా ఓసిపిలో పేలుస్తున్న బాంబుల దెబ్బలతో నిర్వాసితులు భయాందోళనకు గురవుతున్నారు.ఆదివారం ఓసిపిలో వేసిన బ్లాస్టింగ్ బాంబుల దెబ్బలతో ఎస్సికాలనికి చెందిన మారపల్లి రజితకు చెందిన ఇంటిగోడలు నేలమట్టం కావడం,ఇందుకు తోడుగా వర్షం కురియడంతో ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు,బట్టలు తదితర వస్తువులు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేసింది.ఇందుకు జెన్కో కంపెనీ పూర్తి బాధ్యత వహించేలా చర్యలు తీసుకొని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

# ప్రమాదం అంచుల్లోకి వెళ్లిన ఎరువుల లారీ..

ఆళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: ఎదురుగా వచ్చే ట్రాక్టర్ ను తప్పించబోయి ఎరువుల లోడ్ లారీ ప్రమాదం అంచుల్లోకి వెళ్లిన ఘటన ఆళ్ళపల్లి మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ మండలం నుండి ఎరువుల లోడ్ లారీ మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి వస్తున్న క్రమంలో కాచనపల్లి, అనంతోగు గ్రామాల మార్గమధ్యలో ఓ మూల మలుపు వద్ద ఎదురుగా వేగంగా వస్తున్న ట్రాక్టర్ సైడ్ ఇవ్వకపోవడంతో.. సింగిల్ బీటీ రోడ్డుపై లోడ్ లారీ ట్రాక్టర్ ను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డుకు ఓ పక్కకు ఒరిగిందని తెలిపారు. సింగిల్ బీటీ రోడ్డు పక్కనే ఇరు పక్కలా పెద్ద కందకాలు తీసి ఉండటంతో రోడ్డు దిగిన లోడ్ లారీ గోతిలో పడకుండా ఓ పక్కకు ఒరగడంతో ఎరువుల లారీతో పాటు తాను పెను ప్రమాదం నుండి బయటపడ్డానని డ్రైవర్ ఊపిరిపీల్చుకున్నాడు. అనంతోగు, కాచనపల్లి గ్రామాల మధ్య సుమారు 6.5 కి.మీ సింగిల్ బీటీ రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడి, ప్రమాదకరమైన మూల మలుపులు ఉండి అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి, అనేక మంది క్షతగాత్రులైన సంఘటనలు ఉన్నాయి.. అయినా స్థానిక సంబంధిత



అధికారులు, పాలకులు రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని మండల వాసులు, ఉద్యోగులు వాపోతున్నారు. ఇకనైనా డబుల్ రోడ్డు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

# వైద్యసిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: వాతావరణం లో మార్పు,అడపాదడపా వానలు నేపధ్యంలో తరుణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఆసుపత్రిలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విధుల్లో ఉన్న డాక్టర్ శివ రామక్రిష్ణ కు ఆదేశించారు. ఆదివారం ఆయన నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. నిర్మాణంలో 100 పడకల ఆసుపత్రి భావన నిర్మాణ పనులను పరిశీలించారు.త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వ అనుమతులు పొందిన ఎకో పార్క్ నిర్మాణానికి మండల నాయకులతో కలసి స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు వర్షాకాలం నేపథ్యంలో చోటుచేసుకునే సీజనల్ వ్యాధులకు సంబంధించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అక్కడి వైద్యులచే అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు.





# రోజుకు 10 గంటల పని ఉత్తర్వులను రద్దు చేయాలి



పాల్వంచ :అమృత్ తెలంగాణ: కార్మిక శాఖ పర్యవేక్షణలో ఉండే సంస్థల్లో పని చేసే కార్మికుల పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచే విధంగా జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రమ శక్తితోటి కార్పొరేట్లకు అధిక లాభాలను కట్టబెట్టాలనే ఉద్దేశంతో ఒకపక్క మోడీ సర్కార్ 4 లేబర్ కోడ్లను తెస్తున్న నేపథ్యంలో దీన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 9 న యావత్ కార్మిక లోకం సమ్మెకు సిద్ధమవుతుంటే, మరో పక్క రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ అడుగుజాడల్లో నడుస్తూ శనివారం కార్మిక శాఖ తీసుకొచ్చిన జీవోతో 10 గంటలు పెంచడం దారుణమన్నారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేకత విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9వ తేదీన జరిగే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం అయిన ఐఎన్ టీయూసీ సైతం పాల్గొంటుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరించి 10 గంటలు పెంచడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కార్మికుల కు అండగా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తక్షణమే రద్దు చేయాలని పేర్కొన్నారు.

# నాలో ఉన్న సేవా దృక్పథం మే నన్ను రాజకీయాలకు పురికొల్పింది

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న అప్పటి నుండి నాలో ఉన్న సామాజిక సేవా దృక్పథం మే నన్ను రాజకీయాలకు వైపు వచ్చేలా పురికొల్పింది అని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. లైన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఇ,రీజియన్ 8,జోన్ 2 పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ అశ్వారావుపేట 40 వ, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పూర్వ అద్యక్షులు దూబగుంట్ల దుర్గారావు అద్యక్షతన ఆదివారం స్థానిక కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా కంటే ఏదో ఒక సంస్థ,వ్యవస్థ ద్వారా చేసే సామాజిక సేవలో విస్తృత పరిధి ఉంటుందని ఈ ఆలోచన తోనే నేను రాజకీయాలు ద్వారా ఎక్కువ మందికి సేవ చేయొచ్చు అనే ఆలోచనతో




రాజకీయాల్లో ప్రవేశించాలని ఆలోచన వచ్చిందని అన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది లక్కినేని నరేంద్ర బాబు,కార్యదర్శిగా ద్విచక్ర వాహన వ్యాపారి బలుమూరి సూర్యారావు,కోశాధికారిగా పట్టణ ప్రముఖులు జూపల్లి బ్రహ్మ రావు లు చేత పీడీ జీ లైన్ కాపా మురళీ క్రిష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు.

# వానాకాలం పత్తి సాగులో యాజమాన్యం: ఏడీఏ రవి కుమార్

అశ్వారావుపేట : అమృత్ తెలంగాణ: సాగు తరుణం ఆసన్నం అయింది.ఏ పంట సాగు చేసే రైతులు ఆ పంటకు సరిపడా విత్తనాలు,దుక్కి,కూలీ సంబంధ వనరులను సమకూర్చుకుంటున్నారు. అశ్వారావుపేట నియోజక వర్గంలో నూ అంతర్జాతీయ వ్యాపారం పంట, తెల్ల బంగారం లా పిలువబడే ప్రత్తి సైతం సాగు చేస్తారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ప్రతి సాగులో వానాకాలం యాజమాన్యం పై అశ్వారావుపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి.రవికుమార్ రైతులకు అందించే సూచనలు సలహాలు. మిగతా అన్ని పంటలు వలే ప్రత్తి కి 18 రకాల పోషకాలు ప్రధానంగా అవసరం ఉంటాయి. వీటిలో కర్బనం,హైడ్రోజన్,ఆక్సిజన్ గాలి నీటి ద్వారా లభించగా, మిగిలిన పోషకాలైన నత్రజని, భాస్వరం,పొటాషియం, కాల్షియం,మెగ్నీషియం, గంధకం,మాంగనీస్,జింకు మొదలైనవి సేంద్రియ,రసాయనిక ఎరువుల ద్వారా మొక్కలకు అందజేయాలి. ప్రత్తి పంటకు ఎకరాకు కనీసం 4 టన్నుల పశువుల ఎరువు వేయాలి.సిఫారసు చేసిన రసాయనిక ఎరువుల లో మొత్తం భాస్వరం ఎరువును విత్తే ముందు ఆఖరి దుక్కిలో వేయాలి.నత్రజని మరియు పోటాష్ ఎరువులను దుక్కిలో నూ, పై పాటుగా మూడు దఫాలుగా వేయాలి. నత్రజని ఎరువులను సిఫారసు మించి వేస్తే,రొట్ట ఎక్కువగా పెరిగి పంట త్వరగా పూత కాత రానీయదు. భాస్వరం ఎరువు మొక్కల వేరు వ్యవస్థ పటిష్టంగా ఉండటానికి దోహదపడుతుంది కావున భాస్వరం ఎరువులు వాడకం దుక్కి లోనే వేయడం పూర్తిచేయాలి.ఎట్టి పరిస్థితుల్లోనూ పంట 30 రోజులకు తర్వాత భాస్వరం కలిగిన కాంప్లెక్సు ఎరువులను వాడరాదు,

# టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ పొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోందీ క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

# డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!

దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపీడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్డ్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్శియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్తకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ఫ్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది.



ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మద్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

# సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!

సికందర్ స్టార్లు సల్మాన్– రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్– రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్తావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్



పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.






# ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com